క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : వినాయక నిమజ్జాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రోడ్డు క్రాసింగ్‌తొలగింపు కోసం ఎల్‌టీ మరియు 11కేవీ లైన్స్‌ను టవర్స్ పైకి మార్చటం, లైన్ ఎత్తు పెంచే క్రమంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హైదరాబాద్ చౌరస్తా, ఏరియా ఆస్పత్రి, మీనానగర్, విద్యానగర్, పహాడీనగర్, జలీల్‌పూర, రాంనగర్, ఎల్‌బీనగర్, బహార్‌పేట, సీతానగర్, బస్టాండ్, గాంధీనగర్ ,ఆర్‌బీనగర్, సింగన్నగూడెం, టీచర్స్‌కాలనీ, కుమ్మరివాడలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

రక్త దానం మన బాధ్యత

మోత్కూరు : యువకులు విధిగా రక్తదానం చేయాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరు మండల కేంద్రంలో రక్త దానం శిబిరం కర పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 4న మెగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, కార్యదర్శి అన్నారం సత్తయ్య, నాయకులు శ్రీనివాస్, ఉప్పలయ్య, అశోక్, రెడ్‌క్రాస్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మచ్చగిరి, శివ, సంతోష్, ఉదయ్, సతీష్ పాల్గొన్నారు.

దళిత బంధు లబ్ధిదారుల ధర్నా



ధర్నా చేస్తున్న దళితబంధు లబ్ధిదారులు

మోత్కూరు : గత ప్రభుత్వం మంజూరుచేసిన దళిత బంధు యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మోత్కూరు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన లబ్ధిదారులు రోడ్లపై ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాల నుంచి 254మంది దళిత బంధు లబ్ధిదారులుగా ఎంపికయ్యారని, వారి వ్యక్తిగత అకౌంట్లలో రూ.3లక్షలు గత ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. ఎలక్షన్ కోడ్ రావడంతో అకౌంట్లు ఫ్రీజింగ్ చేయడంతో నిధులు అందలేదన్నారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు చెడిపల్లి రఘుపతి, కూరెళ్ల రమేష్, రుద్రవల్లి గణేష్, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు తప్పనిసరి

యాదగిరిగుట్ట రూరల్ : రైతులు పండిస్తున్న పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏడీఏ శాంతినిర్మల అన్నారు. మంగళవారం మండలంలోని సైదాపురం గ్రామంలో నిర్వహించిన డిజిటల్ క్రాప్ సర్వేలో ఆమె పాల్గొని పరిశీలించారు. ఈ పథకాల అమలులో భాగంగా ఈ డిజిటల్ క్రాప్ సర్వే కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సుధారాణి, ఏఈఓ విరణ్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ

భూదాన్‌పోచంపల్లి : విద్యాశాఖ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో భూదాన్‌పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యానికి ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా వారికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం యాదగిరి, ఉపాధ్యాయులు కలీమొద్దీన్, వెంకట్‌రెడ్డి, విజయలక్ష్మి, మేరీ, నర్సిరెడ్డి, మంజుల, జ్యోతి, నర్సింహా, పాఠశాల చైర్మన్ నర్సమ్మ, గ్రామస్తులు అభినందించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన పోతగల్ల సతీష్ ఇటీవల గణేశ్ మండపానికి టార్పాలిన్ కవర్ కప్పబోయి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి మృతిచెందాడు. మంగళవారం సతీష్ కుటుంబాన్ని డీసీసీ ఉపాధ్యక్షుడు క్లాం రాఘవరెడ్డి పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆ బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు మలిపెద్ది అంబరీష్‌రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, పట్టణ కార్యదర్శి గునిగంటి వెంకటేశ్, గొడిసె నాగభూషణ్‌గౌడ్, పెరుమాండ్ల దానయ్య, పాల్గొన్నారు.

జనహృదయ నేత వైఎస్సార్‌కు నివాళి

భువనగిరిటౌన్ : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి జిల్లా కాంగ్రెస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. విద్యానగర్‌లో రాజశేఖర రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, టీపీసీసీ సభ్యుడు తంగెళ్లపల్లి రవికుమార్, ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, నాయకులు వెంకటేశం, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, బసబోయిన రాజేష్, అతహర్, దేవరకొండ నరసింహ, లయిఖ్‌అహ్మద్, పెంట ప్రవీణ్, గుర్రాల శ్రీనివాస్, సలావుద్దీన్, గూమిడల్లి రమేష్, తాడూరి నరసింహ, గ్యాస్ చిన్న, సిరికొండ శివ ఉన్నారు.



బీబీనగర్ : గూడూరు టోల్‌ప్లాజా వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్ రూరల్ : ధర్మోజీగూడెంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

యాదగిరిగుట్ట : దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో టీటీడీ లోకల్ అడ్వైజరీ మాజీ మెంబర్ వడ్లోజు వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలకుంట్ల బాల్‌నర్సయ్యగౌడ్‌లు పేదలకు చేతి కర్రలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి, స్థానికులకు, యాదగిరి క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కలకొలను సతీష్‌రాజ్, రాము, దొంత భరణి, కొండపాక ప్రవళిక, చియా కృష్ణ, గణేష్, సాయి హర్షవర్ధన్ తదితరులున్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకులలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు కోట రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుక్క రవి, దారెడ్డి ముత్యంరెడ్డి, షేక్ ఫజల్, కోట శ్రీకాంత్, ఒంటెద్దు భాను, చుక్క వసంత, ముదికొండ లక్ష్మయ్య, రాములు, సామల నవీన్‌రెడ్డి, నర్సింహ, షేక్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి వేడుకలను మంగళవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, నాయకులు ఎండీ గౌస్‌ఖాన్, చెరుకు లింగస్వామి, మాధని గోపాల్, ఊదరి యాదయ్య, ముత్యాల గణేష్, ప్రభాకర్‌గౌడ్, బుచ్చిరాములు,పాల్గొన్నారు.

మోత్కూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మోత్కూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్‌ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ మండల కమిటీల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరసానిపల్లి సందీప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి.సమీర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : ప్రజల హృదయాలను గెలుచుకున్న మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలోని ధర్మోజిగూడెంలో చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ వైఎస్ విగ్రహాలకు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ, మండల నాయకులు ఎనుగు రవీందర్‌రెడ్డి, ఊదరి శ్రీనివాస్, సత్తయ్య, బాలయ్య, యువజన నాయకులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : అన్నదానం చేస్తున్న వడ్లోజు వెంకటేష్, నాయకులు



చౌటుప్పల్ : రాజీవ్ స్మారక భవనంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోటకొండూరు : రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీబీనగర్ : దివంగత నేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద గల ఆయన విగ్రహానికి మంగళవారం కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, బాలకృష్ణగౌడ్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, పెంటయ్యగౌడ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జనహృదయనేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, పబ్బు ఉపేందర్ బోస్, పలుసం సతీష్, కంకల కిష్టయ్య, చెరుకు శివయ్య, పబ్బు సురేందర్, ముత్యాలు, పాల్గొన్నారు.

రామన్నపేట : పేదల సంక్షేమానికి బాటలు వేసిన మహనీయుడు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండీ జమీరొద్దీన్, బట్టె సంతోష్‌కుమార్, జినుకల ప్రభాకర్, గోదాసు పృధ్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండీ నాజర్, జెల్ల వెంకటేశం, సాల్వేరు లింగం, ఎండీ అక్రం, అప్పం లక్ష్మీనర్సు, కొత్తపల్లి అబ్రహం , కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, గోదాసు శ్రీను, లవనం సాయి పాల్గొన్నారు.

రాజాపేట : మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతిని రాజాపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ నాయకులు పాల్గొన్నారు.

మహనేతకు నివాళి

తుర్కపల్లి : మహనేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వెంకటేష్, పలుగుల శ్రీనివాస్, సుదర్శన్ గౌడ్, నిఖిల్‌గౌడ్ ఉన్నారు.



తుర్కపల్లిలో..



రాజాపేటలో..

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాక అధ్యక్షుడు నోముల చందు, గుమ్మడి సోములు, కొరుటూరి సిద్దులు, పల్లె రాజాలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడ్ నగేష్, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశంగౌడ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొంతం మోహన్‌రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, వంగాల మల్లేష్‌గౌడ్, భూమండ్ల అశోక్, జూకంటి మధు ఉన్నారు.



రామన్నపేటలో..



మోత్కూరులో..



భూదాన్‌పోచంపల్లి : కనుముకులలో..



ఆలేరు రూరల్ : వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పల్లె శ్రీనివాస్‌గౌడ్, విద్యార్థులు



వలిగొండలో..



ఆత్మకూరు(ఎం)లో..

9న మహాగర్జన సన్నాహక సమావేశం

చౌటుప్పల్ : పెన్షన్‌దారుల మహాగర్జన సన్నాహక సమావేశం ఈనెల 9న చౌటుప్పల్‌లో నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్నాహక సమావేశానికి ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దుప్పల్లి అనిల్‌కుమార్, దుబ్బ రామకృష్ణ, నల్ల చంద్రస్వామి, ఇటుక దేవేందర్, బోయ రామచంద్రం, శ్రావణ్, శ్రీనివాస్, శ్యాం, జహంగీర్ పాల్గొన్నారు.

జెన్నయ్య మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటు

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ మలి ఉద్యమనేత, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మెరుగు జెన్నయ్య యాదవ్ మృతి పార్టీకి తీరనిలోటని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందిన జెన్నయ్య మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే వంకమామిడి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సుర్వి సత్యనారాయణగౌడ్ తండ్రి సుర్వి రాములుగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెండటంతో ఆ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల ధర్నా

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. అనంతరం ఎంపీడీఓ జె.రాములు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి సిబ్బంది నోముల స్వామి, కూరెల్ల కిష్టయ్య, ఇంద్రపెల్లి జ్ఞానేశ్వర్, పాలేపాక శ్రీను, రాగటి శ్రీను, వేముల లక్ష్మి, అయిలయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

బీబీనగర్ : మల్టీ పర్పస్ విధానాన్ని రుద్దు చేసి గ్రామ పంచాయితీ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకుల గాడి శ్రీనివాస్, బాలయ్య, యాదయ్య, రమేష్, శ్రీరాములు, అండాలు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి పడిన వేతనాలను చెల్లించాలని పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గాదె ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము కోరారు. మంగళవారం వివిధ డిమాండ్ల సాధనకోసం గ్రామపంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపీడీఓ రాములకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మంచాల రేణుక, చినలచ్చి స్వామి, ఉప్పునూతుల నర్సింహ, బొడ్డు సాలయ్య, చిత్రకంటి శోభ, గాదె ముత్తమ్మ, జినుక లక్ష్మమ్మ, ములకలపల్లి జయమ్మ, మట్టె అంజయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలి

చౌటుప్పల్ రూరల్ : గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక ప్రత్యేకాధికారులతో పాలన కొనసాగించడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ అన్నారు. డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జైకేసారంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బురదమయంగా మారిన రోడ్లను, గోపాల మిత్ర పశువుల ఆస్పత్రిని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి గడ్డేటి సర్జీత్, ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు పాలమాకుల రాకేష్, కార్యదర్శి వనం విజయ్‌కుమార్, నాయకులు బొడిగే సైదులు, గంగాదేవి లింగస్వామి, బోయ పృథ్వీ, సీపీఎం నాయకులు మాడగోని మారయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మెప్పు కోసమే సీబీఐ ఎంక్వైరీ



యాదగిరిగుట్ట : రాస్తారోకో నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునిత, బీఆర్‌ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట : కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి జరిగిందని, ఆ కేసును సీబీఐకి అప్పగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అనడం, తనగురువు చంద్రబాబునాయుడు మెప్పును పొందేందుకే అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసిన సీబీఐ విచారణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించి, అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పోలీసులు దిష్టిబొమ్మను దహనం చేయకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్‌ఎస్ శ్రేణులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మపై పెట్రోల్ పోసి కాల్చి వేసిన తరువాతనే బీఆర్‌ఎస్ శ్రేణులు నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మిడి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, నాయకులుతదితరులున్నారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్‌ది తప్పుడు ప్రచారం

ఆలేరు : బస్టాండ్ వద్ద ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం సీబీఐ విచారణ కోరడాన్ని నిరసిస్తూ నాయకులు రాస్తారోకో చేశారు. సీఎం దిష్టిబొమ్మను దహనం చేసే ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఎస్ఐ వినయ్ నచ్చజెప్పడంలో రాస్తారోకో నాయకులు విరమించారు. ఆలేరు పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, కుమార్, శ్రీనివాస్‌యాదవ్, భేతిరాములు, సంపత్,కృష్ణ, ఉప్పలయ్య, అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

ఆత్మకూరు(ఎం): కాళేశ్వరం ప్రాజెక్టుపైన కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాయిగిరి–మోత్కూరు మెయిన్ రోడ్డుపై మంగళవారం సుమారు గంటసేపు రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, నాయకులు కోరె భిక్షపతి, నాయిని నర్సింహారెడ్డి, బూడిద రాములు గౌడ్, పుట్ట నర్సిరెడ్డి, కాలె మల్లేశం, బీసు ధనలక్ష్మి, గనగాని మల్లేశం గౌడ్, మామిడి శ్రీనువాసరెడ్డి, సోలిపురం అరుణ, నాయిని శశికళ, నాతి రాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు నష్టం చేస్తున్న కవిత

ఆత్మకూరు(ఎం) : బీఆర్‌ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నష్టం చేస్తున్నారని బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె వెంట నాయకులు బీసు ధనలక్ష్మి, నాయిని శశికళ, మల్లమ్మ ఉన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, శ్రీకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎగ్గిడి కృష్ణ, కృష్ణంరాజుగౌడ్, వెంకటేష్, లింగం, మధు ఉన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాళేశ్వరం నివేదికకు వ్యతిరేకంగా, సీబీఐకి అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, నాయకులు వంగాల వెంకన్న, మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మండల స్థాయి టీఎల్‌ఎం మేళా



భూదాన్‌పోచంపల్లి : జూలూరులో టీఎల్‌ఎం మేళాను ప్రారంభిస్తున్న ఎంఈఓ ప్రభాకర్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం)మేళాను ఎంఈఓ పి. ప్రభాకర్ ప్రారంభించారు. కాగా ఈ మేళాలో మండలంలోని 29ప్రాథమిక పాఠశాలల నుంచి 90ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చి మొదటి, రెండో స్థానాలలో నిలిచిన 8 పాఠశాలలను జిల్లా స్థాయి టీఎల్‌ఎం మేళాకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతిభకనబర్చిన పాఠశాలలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, దానయ్య, రిసోర్స్‌పర్సన్‌లు నాగేందర్‌రెడ్డి, బాలబాబు, సునిత, శ్రీధర్, రవిచంద్ర, వీరాచారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : టీఎల్‌ఎం మేళా (బోధన అభ్యాసన సామగ్రి)తో ఉపాధ్యాయులు బోధించడానికి, విద్యార్థులు అర్థంచేసుకోవడానికి సులువుగా ఉంటుందని ఎంపీడీఓ జె.రాములునాయక్, ఎంఈఓ మహదేవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్సీ వద్ద నిర్వహించిన మండల స్థాయి టీఎల్‌ఎం మేళాను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఉపాధ్యాయులు కె. శ్రీనువాస్, వెంకట్‌రెడ్డి, రత్నమాల, ధనలక్ష్మి, ఆర్పీలు చిత్తరంజన్, రామకృష్ణ, శ్రీను, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి ప్రభుత్వ సాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా వస్తువులను పంపిణీ చేశారు. ఆయనవెంట తహసీల్దార్ సి. లాల్‌బహదూర్‌శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి సైదులు ఉన్నారు.

వలిగొండ : ప్రభుత్వం ఇళ్లు లేని నీరు పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని మాందాపురంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి ఆయన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం మండలంలోని నాగారం మధిర కమ్మగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఎంపీపీఓ జలంధర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలోహౌసింగ్ ఏఈ కిరణ్ , పంచాయతీ కార్యదర్శులు లింగ స్వామి, పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. అలాగే మండలంలోని మైలారం గ్రామంలో గల పల్లె దవాఖానను తనిఖీ చేసి పేషెంట్లతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి స్కూల్ హెడ్మాస్టర్ శంకరయ్య మధ్యాహ్న భోజన నిర్వహణ తీరు పట్టించుకోకపోవడం, పర్యవేక్షణ సరిగా లేదని నిర్ధారించారు.దీంతో హెడ్మాస్టర్ శంకరయ్యకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డీఈవో సత్యనారణయణకు ఆదేశాలిచ్చారు.ఈ మేరకు హెచ్‌ఎం శంకరయ్యకు డీఈవో సత్యనారణయణ షోకాజ్ నోటీస్ జారీ చేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంఎల్‌హెచ్‌పీ భరత్, పంచాయితీ కార్యదర్శులు నవీన్, గణేష్,, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



రామన్నపేట : నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

పాఠశాల గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : దాతల సహకారంతో ఏర్పాటు చేసిన పాఠశాల గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ డిగ్రీ కళాశాల లెక్చరర్ వడ్డేపల్లి లక్ష్మీనర్సయ్య రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పాఠశాల గ్రంథాలయం, వృత్తి విద్యా కేంద్రానికి పుస్తకాలు, టేబుళ్లు, కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనకు అభినందన సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మీనర్సయ్య, పద్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆయన కుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వడ్డేపల్లి నవీన్ రూ.50 వేల విలువైన రెండు కంప్యూటర్లను పాఠశాలకు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు తొగిటి మనోహరాచారి పాల్గొన్నారు.